# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



చేర్యాల మండలం ముస్త్యాలలో ప్రచారం భాగంగా మాట్లాడుతున్న బీఆర్ఎస్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి



చేర్యాల : కడవేర్గులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మహిళలు

- మహిళల ఆత్మగౌరవం పెంచిన సీఎం కేసీఆర్
- గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత నాదే..
- రైతులకు 24 గంటలు కరెంట్ ఇస్తే కాంగ్రెస్ నాయకులకు ఎందుకు నొప్పి
- పల్లెల్లో 'పల్లా'కు అపూర్వ స్వాగతం
- బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, నవంబర్ 9 : సీఎం కేసీఆర్ పాలనలో ప్రభుత్వ పథకాలు కావాలంటే దరఖాస్తులు పెట్టేది లేదని, అధికారులు, నాయకులకు దండాలు పెట్టాల్సిన అవసరం లేదని, అర్హులందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని ముస్త్యాల, కడవేర్గు, పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట, నాగపురి, శభాష్‌గూడెం గ్రామాల్లో ఆప్కో రాష్ట్ర మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, శాసనమండలి మాజీ విప్ బొడెకుంటి వెంకటేశ్వర్లు, ఎంపీపీ కరుణాకర్, ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్‌తో కలిసి పల్లా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడాలేని విధంగా మహిళల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి ఆడబిడ్డల ఆత్మగౌరవం పెంచారని తెలిపారు. సీఎం కేసీఆర్ 24 గంటల పాటు ఉచిత కరెంట్ సరఫరా చేస్తే కాంగ్రెస్ మాత్రం మూడు గంటలు కరెంటు సరిపోతుందని చెప్పడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ వివిధ కార్యక్రమాలు చేపడితే కాంగ్రెస్ నాయకులకు ఎందుకు నొప్పి అవుతుందని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలు అమలు చేస్తామని వచ్చే కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న నాలుగు రాష్ట్రాల్లో అమలు చేయని పథకాలను.. తెలంగాణలో ఎలా అమలు చేస్తారని అన్నారు. కాంగ్రెస్ జనగామ అభ్యర్థి తనపై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నాడని, దమ్ముంటే తనతో అభివృద్ధిలో పోటీ పడాలని సవాల్ విసిరారు. తాను రియల్ ఎస్టేట్ వ్యాపారిని కాదని, జనగామ నియోజకవర్గంలో ఒక్క గజం కొనుగోలు చేయనని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసిన నన్ను గెలిస్తే గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లేశం, సర్పంచులు ఎల్లారెడ్డి, కొమ్ముల స్వప్న, కత్తుల కృష్ణవేణి, నూనె వెంకట్, బండమీది సంతోషీకరుణాకర్, బొడ్డు స్వప్నాకిరణ్, ఎంపీటీసీ గదరాజు యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ వంగా చంద్రారెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గదరాజు చందు, పర్వతాలు, ఉల్లెంగల ఏకానందం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోతి విజయ్‌రావు, మీస పార్వతి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ రంజితాకృష్ణమూర్తి, వకులాభరణం నర్సయ్య పంతులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముదిరాజ్ మహాసభ నాయకులు

## ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

చేర్యాల, నవంబర్ 9 : జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో జరిగే ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలిరావాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకుడు, కొమురవెల్లి మల్లన్న ఆలయ మాజీ చైర్మన్ గీస భిక్షపతి ముదిరాజ్ పిలుపునిచ్చారు. గురువారం చేర్యాల పట్టణంలో ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షుడు, చేర్యాల ఎంపీపీ కరుణాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గీస భిక్షపతి మాట్లాడుతూ రేపు(శనివారం) బచ్చన్నపేటలో జరిగే ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనానికి ముదిరాజ్ రాష్ట్ర మహాసభ అధ్యక్షుడు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. సమ్మేళనానికి చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల నుంచి ముదిరాజ్ బంధువులు, కులపెద్దలు, సొసైటీ అధ్యక్షులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి సాగర్, బైరాన్‌పల్లి ఎంపీటీసీ నర్సింహులు, వల్లంపట్ల ఎంపీటీసీ గుళ్ల భిక్షపతి, చేర్యాల పట్టణ అధ్యక్షుడు చింతల రవి, వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డకు అండగా ఉంటా..



నాగలక్ష్మికి భరోసా ఇస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 9 : మద్దూరు మండలం నర్సాయపల్లిలో తల్లిదండ్రులను కోల్పోయి పెద్దమ్మ కోడిపల్లి సాయవ్వ వద్ద పెరుగుతున్న నాగలక్ష్మికి తాను అన్ని విధాలా అండగా ఉంటానని మద్దూరు ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి హామీనిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఎంపీపీకి నాగలక్ష్మి తన దీనమైన పరిస్థితిని చెప్పుకోవడంతో చలించిపోయిన ఆయన నాగలక్ష్మి వివాహాన్ని తన సొంత ఖర్చులతో జరిపిస్తానని గ్రామస్తుల మధ్య ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తవిటి యాదగిరి, వార్డు సభ్యులు ముస్త్యాల శ్రీనివాస్, బాల్‌నర్సయ్య, కనకయ్య, మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల తొలిగింపు

చేర్యాల, నవంబర్ 9 : కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి క్షేత్రంలోని సర్వే నెం.228లో అక్రమంగా నిర్మించిన భవనాన్ని దేవాలయ అధికారులు బుధవారం తొలిగించారు. అధికారులు సర్వే నిర్వహించి జేసీబీ సహాయంతో దేవాలయ ఒగ్గు పూజారి మక్కపల్లి చిన్న పర్వతాలు అక్రమంగా నిర్మించిన భవనాన్ని ఈవో బాలాజీ ఆదేశాల మేరకు తొలిగించారు.

## 'కారు' గుర్తుకు ఓటేయండి

**జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి**

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 9 : సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి కోరారు. గురువారం రాత్రి మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్‌తో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణీచంద్రమౌళి, ఏఎంసీ డైరెక్టర్ ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.



గాగిళ్లాపూర్‌లో మహిళలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న జనగామ జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి



చేర్యాల : పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు

**బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

కొమురవెల్లి, నవంబర్ 9 : సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం కొమురవెల్లి మండలంలోని రసూలాబాద్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వైస్ ఎంపీపీ రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జనగామ పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ పల్లా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరినవారిలో మెరుగు ఏగొండ, బొమ్మకంటి పెంటయ్య, దుబ్బాల శ్రీకాంత్, వల్లకాటి లక్ష్మీనారాయణ, మెరుగు చంద్రం, దుబ్బాల సిద్ధిరాములు, జనగామ శ్యాంబాబు, మెరుగు భిక్షపతి ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముత్యం నర్సింహులుగౌడ్, పచ్చిమండ్ల వెంకటేశ్‌గౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కనకయ్యగౌడ్ పాల్గొన్నారు.

**చేర్యాలలో కాంగ్రెస్‌కు షాక్**

చేర్యాల, నవంబర్ 9 : మండలంలో కాంగ్రెస్‌కు భారీ షాక్ తగలింది. కాంగ్రెస్‌కు చెందిన ముస్త్యాల ఎంపీటీసీ ఖమర్‌సుల్తానాతోపాటు మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకుడు అతాహార్‌అహ్మద్, ఆకునూరు గ్రామ ఎంపీటీసీ (1) సుంకరి శ్రీధర్‌గౌడ్ బీఆర్ఎస్‌లో చేరారు. గురువారం చేర్యాలలో బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మల్లేశంగౌడ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ పాలనలో పల్లెలు ప్రగతి బాట

కొమురవెల్లి, నవంబర్ 9 : సీఎం కేసీఆర్ పాలనలో పల్లెలు ప్రగతిబాటలో పయనిస్తున్నాయని జడ్పీటీసీ సిలువేరు సిద్ధప్ప అన్నారు. గురువారం కొమురవెల్లి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో పల్లెలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందాయని తెలిపారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేందర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కృష్ణాగౌడ్, కొమురవెల్లి సర్పంచ్ లతాకిష్టయ్య, ఉపసర్పంచ్ శ్రీధర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కిష్టయ్య, ముత్యం నర్సింహులుగౌడ్, సత్యం, నారాయణగౌడ్, తిరుపతితోపాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



కొమురవెల్లిలో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ సిద్ధప్ప, నాయకులు



మద్దూరు : నర్సాయపల్లిలో వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

## జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 9 : మద్దూరు మండలం నర్సాయపల్లిలో ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రేబర్తి, వల్లంపట్ల గ్రామాల్లో బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. బైరాన్‌పల్లి, బెక్కల్ గ్రామాల్లో బీఆర్ఎస్ ధూళిమిట్ట మండల అధ్యక్షుడు మంద యాదగిరి ఆధ్వర్యంలో మర్మాములలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. లింగాపూర్‌లో పీఏసీఎస్ మాజీ చైర్మన్ బండి చంద్రయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్నికల ఇన్‌చార్జిలు పల్లా కరుణాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు చొప్పరి వరలక్ష్మీసాగర్, సర్పంచులు దీపికావేణుగోపాల్‌రెడ్డి, సవితాచంద్రశేఖర్, స్రవంతీపరశురాములుగౌడ్, ముక్క కనకయ్య, ఎంపీటీసీ నర్సింహులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ధూళిమిట్ట : బైరాన్‌పల్లిలో ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్న యాదగిరి, నాయకులు